# తొలి వెలుగు

గురువారం,
28 అక్టోబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## జాలర్లకు జాక్‌పాట్..!



కోల్ కతా,తొలివెలుగు:ఒకే ఒక్క చేప వారి జీవితాల్లో వెలుగులు నింపింది.పశ్చిమ బెంగాల్‌లోని 24పరిగణాల జిల్లాలో జరిగిందీ సంఘటన. జాలర్ల వలలో తెలియా భోలా చేప చిక్కింది.7 అడుగుల పొడవు,75 కేజీల బరువుతో ఉన్న ఈ చేప రూ.36 లక్షల ధర పలికింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



## బైక్‌పై ఎగరావచ్చు!

టోక్యో,తొలివెలుగు: గాల్లో చక్కర్లు కొట్టే బైకులు వచ్చేశాయి. జపాన్‌కు చెందిన అలీ టెక్నాలజీస్ అనే కంపెనీ మొట్ట మొదటి సారిగా ఫ్లయింగ్ బైక్ ను తయారు చేసింది.గంటకు వంద కిలోమీటర్ల వేగంతో వెళ్లే ఈ బైక్ 40 కిలోమీటర్ల వరకూ ప్రయాణిస్తుంది.ఖరీదు దాదాపు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బతకాలా.. చావాలా?

### ● వరి వద్దంటే మా గతేంటి?



హుజూరాబాద్,తొలివెలుగు: సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమ ర్శలు చేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.వరి వస్తే ఉరే అంటు న్న సీఎం గతంలో సన్నాలు పం డించమని చెప్పలేదా..? రైతులు ఆయన మాట నమ్మి పండిస్తే వాటిని కొనకుండా మోసం చేయ లేదా అని ప్రశ్నించారు. ఇప్పు డేమో వరి వేయొద్దని చెబుతారా.. తమ పొలంలో వరి తప్ప ఏం పండదని,ఇప్పుడేం చేయాలని కేసీఆర్ ను నిల దీశారు.టీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు ఎన్నో కష్టాలు అనుభవి స్తున్నారన్న రేవంత్..నోటిఫికేషన్లు ఎప్పుడిస్తారో చెప్పాలని ప్రశ్నిం చారు. కేసీఆర్ నౌకరివ్వక పిల్లగాని పెళ్లికాకపాయే..బిడ్డ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# 48 గంటలు!

## ప్రచారం క్లోజ్..ప్రలోభం..?

ఇక ఏం చేసైనా గెలవాలనుకున్నపార్టీ అయితే..ఓటుకు రూ. 6 వేల చొప్పున..ఎంత మంది ఇంట్లో ఉంటే అన్నినెంబర్లతో కూడిన క్యాష్ కవర్లు మంగళవారం అర్ధరాత్రి నుంచే ఇంటింటికి చేర్చుతోంది. మద్యం అయితే ఏరులై పారుతోంది. తాగినోళ్లకు తాగినంత అన్నట్టుగా దొరుకుతోంది.







- **హుజూరాబాద్‌లో అంతా నిశ్శబ్ధం**
- **అసలు కథ మొదలయ్యేది ఇప్పుడే?**
- **అరాచకంతో.. అప్రమత్తం!**
- **విచ్చలవిడిగా మద్యం పంపిణీ!**
- **ఓటుకు6 వేలతో.. ఆఖరి ప్రయత్నం?**

హుజూరాబాద్,తొలివెలుగు:

మైకులు మూగబోయాయ్.. జంక్షన్లు బోసిపోయాయ్.. సవాళ్లు లేవు..ప్రతిసవాళ్లు అంతకన్నాలేవు.నాలుగు నెలలు గా చెవులు చిల్లులు పడేలా సాగి న ప్రచారానికి మొత్తంగా ఫుల్ స్టాప్ పడింది.నిన్నసాయంత్రం 7గంటలతో హుజూరాబాద్ ఉప ఎన్నిక ప్రచారానికి తెరపడింది. నెలలకింద హుజూరాబాద్ వచ్చి న స్థానికేతర నేతలంతా ఖాళీ చేసి వెళ్లిపోయారు.అంతా ప్రశాం తం, అంతకు మించిన నిశ్శబ్ధం. తుఫాను ముందు ప్రశాంతతలా, నివురుగప్పిన నిప్పులా హుజూరా బాద్‌లో ఎటు చూసినా ఇప్పుడు గంభీర వాతావరణమే కనిపిస్తోంది. మే 2న ఈటలను కేబినెట్ బర్తరఫ్ చేయడంతోనే ఉపఎన్నికకు బీజం పడింది. జూన్ 12న ఈటల రాజేందర్ రాజీనామా చేయగానే.. సంగ్రామం మొదలైపోయింది.ఇక అక్టోబర్ 1న నోటిఫికేషన్ రావడం తో హుజూరాబాద్ ఏకంగా అగ్ని గుండంగా మారిపోయింది. ఆ మరుసటి రోజు నుంచి అటు బీజేపీ,ఇటుటీఆర్ఎస్ రాష్ట్రనేతలం తా హుజూరాబాద్‌లో దిగి పోయా రు.సభలూ, సమావేశాలు.. ప్రెస్ మీట్లు,రోడ్‌షోలతో హోరెత్తిస్తూ, ఉపఎన్నికను మరింత వేడెక్కించా రు. మాటలు మంటలయ్యాయి. డైలాగులు డైనమేట్లలా పేలాయి. చూస్తుండగానే రోజులు..నెలలు గడిచిపోయాయి. చివరి రోజు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఖేల్ రత్నాలు..

ఢిల్లీ, తొలివెలుగు:




మేజర్ ధ్యాన్చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన క్రీడాకారు ల లిస్టు వచ్చేసింది. మొత్తం 11 మందికి 2021కి గానూ పుర స్కారం దక్కనుంది. టోక్యో ఒలింపిక్స్ లో సత్తా చాటి బంగారు పతకం సాధించిన జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా, రజతం సాధించిన రెజ్లర్ రవి దహియాలు ఖేల్ రత్న రేసులో ఉన్నారు. అలాగే కాంస్యం సాధించిన బాక్సర్ లవ్లీనా పేరు కూడా లిస్టులో ఉంది. ఫుట్ బాల్ ఆటగాడు సునిల్ రికార్డ్ సృష్టించాడు. ఖేల్ రత్న అవార్డు అందుకోనున్న మొట్టమొదటి ఫుట్ బాల్ ఆటగాడిగా చరిత్రలోకి ఎక్కుతున్నాడు. వీరితోపాటు క్రికెటర్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పెగాసస్..నిగ్గు తేల్చాల్సిందే

ఢిల్లీ, తొలివెలుగు:పెగాసస్ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దీనిపై నిజానిజాలను తెలుసుకునేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటైంది.ముగ్గురు సభ్యులతో ఉండే ఈ టీమ్‌ను రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఆర్వీ రవీంద్రన్ లీడ్ చేయనున్నారు. కమిటీ పనితీరును తామే పర్య వేక్షిస్తామని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు పెగసస్ తో ఫోన్లు హ్యాక్ చేస్తున్నారనే వార్త వెలుగులోకి వచ్చింది. విపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు ఇలా అనేక రంగాలకు చెందిన 300మందికి పైగా ప్రముఖుల ఫోన్లు హ్యాక్ అయ్యాయని కథనాలు వచ్చాయి. పార్లమెంట్ సమావేశాలు కూడా సజావుగా సాగలేదు. కేంద్రం టార్గెట్‌గా విపక్ష సభ్యులు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తిరుపతి ఎయిర్ పోర్ట్ కూడా..?

ఢిల్లీ, తొలివెలుగు:




దేశంలోని 13 విమా నాశ్రయాలను ప్రైవేట్ పరం చేసేందుకు కేం ద్రం సిద్ధమవు తోం ది. వీటిలో తిరుపతి కూడా ఉంది.ఈ మేర కు ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంజీవ్‌కుమార్ జాతీయ మీడియాకు వెల్లడిం చారు. ఏడు చిన్న, ఆరు పెద్ద విమానాశ్రయాలను కలిపి ఉమ్మడిగా బిడ్డింగ్ నిర్వహించాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది. ఇందులో భాగంగానే వారణాశి, ఖుషీనగర్, గయ, అమృత్‌సర్, కాంగ్రా, భువనేశ్వర్, తిరుపతి, రాయ్‌పూర్, ఔరంగాబాద్, ఇండోర్, జబల్‌పూర్, తిరుచ్చి, హుబ్లి విమానాశ్రయాలను ఒక్కో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డ్రగ్స్‌కు ఏపీ అడ్డా



మంగళగిరి, తొలివెలుగు:

ఏపీ మాదకద్రవ్యాలకు కేంద్రంగా మారిందని ఈ ప్రభావం దేశమంతటా పడుతోందని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ విమర్శలు చేశారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు 2018లో ఆయన చేసిన పోరాటయాత్రలో చాలా ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు.ఏవోబీలో గంజాయి మాఫియాపైనా ఫిర్యాదులు వచ్చాయన్నారు. నిరుద్యోగం, అక్రమ మైనింగ్‌పైనా కంప్లయింట్ లు అందాయని తెలిపారు. హైదరాబాద్ సీపీ, నల్గొండ ఎస్పీ చేసిన వ్యాఖ్యల వీడియోను ట్వీట్ చేశారు పవన్‌కల్యాణ్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## షారూక్‌కు చుక్కలు!



ముంబై, తొలివెలుగు: డ్రగ్స్ కేసులో షారుక్ తనయు డు ఆర్యన్ అరెస్ట్ తర్వాత ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. కొందరు విమర్శలు చేస్తుంటే.. మరి కొందరు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. రోజూ ఆయనకు సంబం ధించిన ఏదో ఓ వార్త బయటకొస్తూనే ఉంది. ఇప్పుడు ఆర్యన్‌ను జైలు ఊచలు లెక్కబెట్టించిన వాంఖడే గతంలో అతడి తండ్రి షారుక్ కు చుక్కలు చూపించాడట.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఓట్టు.. వెయ్యి కోట్ల బెట్టు!

హుజూరాబాద్, తొలివెలుగు:





తెలుగు రాష్ట్రాల్లోని పందెం రాయుళ్ల కు మళ్లీ ఫెస్టివల్ వచ్చింది.ఐపీఎల్ సీజన్ అయిపోయినా..సంక్రాంతి రావ డానికి ఇంకా చాలా సమయమే ఉన్నా బెట్టింగులు కాసేందుకు మరో గట్టి ఛాన్స్ దొరికింది. ఇండియా– పాకిస్థాన్ మ్యాచ్‌ని మించిఉత్కంఠ రేపుతున్న హుజూ రాబాద్ ఉపఎన్నిక వారి పంట పండించేలా ఉంది.ఐపీఎల్‌ను మరిపించేలా తెలంగాణ పొలిటిక ల్ లీగ్‌పై వందల కోట్ల రూపా యలు చేతులు మారుతుండటం పై రాజకీయ పండితులు సైతం విస్తుపోతున్నారు. వెయ్యికి పది వేలు..పదివేలకు లక్ష..లక్షకు కోటి ..ఇదీ హుజూరాబాద్ ఉప ఎన్నిక బెట్టింగ్ ఆఫర్.ఎవరు గెలుస్తారు? ఎన్ని ఓట్ల మెజార్టీతో గెలుస్తారనే క్రైటిరియాపైనే మొత్తం తతంగం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

**హుజూరాబాద్‌పై కాయ్ రాజా కాయ్?**
**వేయి కోట్లు చేతులు మారుతున్నాయా?**
**ఆన్ లైన్ లోనే అంతా జరుగుతోందా?**
**ఇతర రాష్ట్రాల పందెంరాయుళ్లూ..!**
**రంగంలోకి బెట్టింగ్ మాఫియా**

## రాజ్యాంగానికి అతీతుడా!

హైదరాబాద్, తొలివెలుగు: హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయను అంటూ మాట్లాడిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రభుత్వ అధికారి అయి ఉండి రాజ్యాంగానికి అతీతంగా వ్యవహరించడమేంటని రైతులు నిప్పులు చెరుగుతున్నారు. అటు విపక్షాలు, వివిధ సంఘాలు కూడా ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. వెంకట్రామి రెడ్డిని తక్షణమే విధుల నుంచి తొల గించాలని బీజేపీ సీనియర్ నేత గూడూరు నారాయణ రెడ్డి ప్రభు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దిశ.. విచారణ వేగవంతం

హైదరాబాద్,తొలివెలుగు:దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ కేసులో జ్యుడీషియల్ కమిషనర్ విచారణ వేగవంతం చేశారు.ఈ విచారణ చివరి దశ కు చేరుకుంది.బుధవారం దిశ కమిషన్ ముందు హత్యాచారం,హత్య కేసులో ఇన్విస్టిగేషన్ అధికారి నర్సింహారెడ్డి హాజరయ్యారు.ఆయన స్టేట్మెంట్ దిశ కమిషన్ రికార్డు చేసుకుంది. ఇప్పటికే పలువురు సాక్షులను,ఎన్ కౌంటర్ బాధిత కుటుంబాలను, పోలీసు ఉన్నతాధికారులను,అప్పటి సీపీ సజ్జనార్ ను దిశ కమిషన్ విచారించిన సంగతి తెలిసిందే.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పోలీసులకే సవాల్..!

హైదరాబాద్,తొలివెలుగు:హైదరాబాద్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు హల్ చల్ చేశారు.రామంతపూర్ లోని శ్రీనివాస పురంలో ఓ ఇంటి తాళాలు పగలగొట్టరు దొంగలు. సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు,18తులాల వెండి, ముప్పై ఐదు వేల నగదు ఎత్తుకెళ్లారు.ఇటీవల అదే ప్రాంతంలో దొంగతనాలు జరిగాయి.

## అయితే..ధరలు తగ్గుతాయా?

హైదరాబాద్,తొలివెలుగు:హుజూరాబాద్‌లో ఎన్నికల కమిషన్ పని చేస్తుందా? లేదా? అని ప్రశ్నించారు కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంత రావు. విచ్చలవిడిగా డబ్బులు పంచుతున్నారని చెప్పారు. ఓటుకు రూ. 6వేలు ఇస్తున్నారని తెలిపారు.ధరల పెంపుదల విషయంలో బీజేపీ,టీఆర్ఎస్ పార్టీలు ఇద్దరూ దొంగలేనన్నారు.ప్రజలు పడుతున్న కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పెట్రోల్, డీజిల్,నిత్యావసర ధరలు అడ్డగోలుగా పెరుగుతున్నాయని మండి పడ్డారు. మోడీని కలిసిన కేసీఆర్ ధరల పెంపుదలపై ఎందుకు అడగలేదని నిలదీశారు వీహెచ్.గతంలో కేంద్రం గ్యాస్ ధరలు పెంచితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ 50 రూపాయల భారం భరించిందని గుర్తు చేశారు.కేసీఆర్ ప్రభుత్వం కూడా పేదల భారాన్ని భరించాలని డిమాండ్ చేశారు.హుజూరాబాద్‌లో ఈటల గెలిస్తే ధరలు తగ్గిస్తారా..?గొర్రెలు, బర్రెలు ఇస్తే పెరిగిన ధరలు తగ్గుతాయా..?అని ప్రశ్నించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇది రైతు వ్యతిరేక సర్కార్

గుంటూరు,తొలివెలుగు:రాజధాని కోసం ఇన్ని రోజులు ఉద్యమం చేయడం దురదృష్టకరం.అమరావతిపై ఎన్నోతప్పుడు ప్రచారాలు చేశారు. ఉద్యమాన్ని అణచడానికి ఎన్నోకుట్రలు పన్నారని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు.మేము అధికారంలోకి వస్తే రాజధాని మార్చమని వైసీపీ నేతలు నమ్మించారు.ఏపీ రాజధాని ఎక్కడ అంటే అయోమయ పరిస్థితి అంటూ.. రాజధానిని అవహేళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ సొమ్ముతో పెద్ద లాయర్లను పెట్టి రైతులకు వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తున్నారని ఆరోపించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## న్యాయం కావాలి

విజయవాడ,తొలివెలుగు:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ లేఖ రాశారు.రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టండని కోరారు రామకృష్ణ .రేషన్ డీలర్లు కమిషన్ ద్వారా వచ్చేమొత్తంలో నుండి షాప్ అద్దె,విద్యుత్ ఛార్జీలు,దిగుమతి చార్జీలు భరించాల్సి వస్తోందన్నారు.రేషన్ డోర్ డెలివరీ వలన డీలర్లకు ఆదాయం తగ్గి,పలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు.కార్డుదారులు రేషన్ షాపులకు రాకపోవడంతో నాన్ పిడిఎస్ సరుకులు అమ్ముకోలేని పరిస్థితి నెలకొందన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నిర్లక్ష్యం తగదు

ఢిల్లీ,తొలివెలుగు:దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 13,451 మంది కరోనా బారిన పడ్డారు.585 మంది మృతి చెందారు.అలాగే అదే సమయంలో 14,021 మంది కరోనా నుంచి కోలుకున్నారు. దీంతో ఇప్పటిబివరకు నమోదు అయిన మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య..3,42,15,653 కు చేరింది.అలాగే డిశ్చార్జ్ అయిన వారి సంఖ్య 3,35,97,339కి చేరింది.ఇక,కరోనాతో మృతి చెందినవారి సంఖ్య 4,55,653కి చేరగా యాక్టివ్ కేసుల సంఖ్య 3,91,516కి చేరింది.

## పండుగల ఎఫెక్ట్!

హైదరాబాద్,తొలివెలుగు:బంగారం ధరలు అసలు తగ్గటం లేదు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో..22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 200 పెరిగి రూ.45,200కి చేరింది.అలాగే 24 క్యారెట్ల10 గ్రాముల బంగారం రూ.220 పెరిగి రూ.49,150 కి చేరింది. బంగారం ధర పెరగగా..వెండి ధర మాత్రం తగ్గింది.కిలో వెండి రూ. 100 తగ్గి రూ.70,200కి చేరింది.

## దోపిడీ వ్యతిరేక పోరాటమిది



హైదరాబాద్,తొలివెలుగు: హుజురాబాద్ ప్రజలంతా ఒక్కటే ఆలోచన చేస్తున్నారన్నారు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క.ఇక్కడ జరిగే ఎన్నిక అభివృద్ధి.. సంక్షేమం కోసం కాకుండా..ఈటల రాజేందర్.. కేసీఆర్ నాయత్వంలోని టీఆర్ఎస్ పార్టీల మధ్య ఎవరు ఎక్కువ దోపిడీ చేశారన్నదానిపైనే జరుగుతోందన్నారు భట్టి.తమ అభ్యర్థి వెంకట్ ప్రసంగాలు ప్రజల్నిఆకట్టుకున్నాయన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దళితులకు సారీ చెప్పాల్సిందే

**దళిత బంధుపై కేసీఆర్ పచ్చిఅబద్ధాలు**
**కోర్టులో ప్రభుత్వలాయర్ ఏం చెప్పారు?**
**అన్నిపార్టీలు సహకరించాయనలేదా?**
**వరిసాగుపై మీ నియంతృత్వమేంటి?**
**అసలా కలెక్టర్..కలెక్టరేనా..?**





హుజూరాబాద్,తొలివెలుగు: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ మరో సారి నిప్పులు చెరిగారు. తాలిబన్ సీఎం అంటూ తీవ్రస్థాయిలో మండి పడ్డారు.రైతుల పట్ల అరాచకంగా వ్యవహరిస్తూ..వారికి విత్తనాలు కూడా దొరకకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.సుప్రీం కోర్టు తీర్పును కూడా గౌరవించబోమని చెప్పిన కలెక్టర్..కలెక్టరేనా అని ప్రశ్నించారు.దళిత బంధు నిలిపివేత విషయంలో బీజేపీపై ఆరోపణలు చేయడంపై ఆయన మండిపడ్డారు.కోర్టులో ప్రభుత్వ హౌతరపున న్యాయవాది దళిత బంధుకు అన్ని పార్టీలు సహకరించాయని చెప్పి..మాట మార్చడమేంటని నిలదీశారు.ఎలక్షన్ కమిషన్ న్యాయవాది తమకు ఎవరూ లేఖ రాయలేదని..తామే సుమోటోగా తీసుకున్నామని చెప్పారని స్పష్టం చేశారు.ఇప్పుడు టీఆర్ఎస్ నేతలు తమ తలలని ఎక్కడ పెట్టుకుంటారని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా దళితులకు టీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను క్రికెట్ కామెంటర్ హర్ష భోగ్లేతో పోల్చారు బండి సంజయ్. క్రికెట్‌లో హర్ష భోగ్లే.. రాజకీయాల్లో కేసీఆర్ ఇద్దరూ ఒక్కటేని అన్నారు.ఇద్దరివి మాటలు తప్ప చేతలు ఉండవని ఎద్దేవా చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## "సెక్యూరిటీ" కైసా హై?




దుబాయ్, తొలివెలుగు:
ఎట్టకేలకు న్యూజిలాండ్‌పై పగ తీర్చుకుంది పాకిస్తాన్.సెక్యూరిటీ రీజన్స్‌తో సెప్టెంబర్‌లో టూర్‌ను క్యాన్సిల్ చేసుకున్నకివీస్ ను టీ-20 వరల్డ్ కప్‌లో ఓడించింది.ఈ క్రమంలోనే పాకిస్తాన్ ఫ్యాన్స్ వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. న్యూజిలాండ్ ఓడిపోయినతర్వాత ట్విట్టర్‌లో సెక్యూరిటీ అనేపదం ట్రెండింగ్‌లో నిలిచింది. కివీస్‌ను టార్గెట్ చేస్తూ పాక్ ఫ్యాన్స్ కొన్ని వీడియోలను పంచుకున్నారు.వాటిలోస్టేడియంలోని ఫ్యాన్స్ సెక్యూరిటీ అంటూ కేకలు పెట్టే వీడియో బాగా వైరల్ అవుతోంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డేంజర్‌లో ఖమ్మం, విజయనగరం!



ఢిల్లీ,తొలివెలుగు:

ప్రకృతి వైపరీత్యాల ముప్పు తెలుగు రాష్ట్రాలకు అధికంగా ఉన్నట్టు తేలింది.వరదలు,కరవులు, తుపాన్లు వంటి విపత్తులతో రెండు రాష్ట్రాలూ తరచూ ఇబ్బందులు పడతాయని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. దేశంలో వాతావరణ సంబంధ విపత్తులు ఎక్కువగా ఎదురయ్యే జిల్లాలపై హౌకౌన్సిల్ ఆన్ ఎనర్జీ,ఎన్విరానిమెంట్ అండ్ వాటర్ ఓ అధ్యయనం నిర్వహించింది. అందులో ఏపీకి చెందిన విజయనగరం, తెలంగాణకు చెందిన ఖమ్మం జిల్లాలు కూడా ఉన్నాయి.అలాగే తమిళనాడులో చెన్నై, ఒడిశాలో గజపతి,మహారాష్ట్రలో సాంగ్లి, అస్సాంలో ధెమాజీ,నగావ్ జిల్లాలకు ప్రకృతి వైపరీత్యాల ప్రమా దం పొంచి ఉందని తెలిసింది. దేశంలో 80 శాతం మంది పౌరులు..వాతావరణ సంబంధ విపత్తులు ఎక్కువగా ఎదురయ్యే జిల్లాల్లోనే నివసిస్తున్నారని అధ్యయనం వెల్లడించింది.అంటే దేశంలోని 20 మందిలో 17 మంది వాతావరణ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని..అందులో ప్రతి ఐదుగురు భారతీయులు తీవ్రమైన ముప్పును

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కెనడాలో మన మహిళా మంత్రి



ఒట్టావా, తొలివెలుగు:

కెనడాలో భారత సంతతి మహిళకు కీలక పదవి దక్కింది.ఆ దేశ నూతన రక్షణ మంత్రిగా అనితా ఆనంద్ నియమితు లయ్యారు. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో ప్రధాని జస్టిన్ ట్రుడో ఆమెకు ఈ బాధ్యత అప్పగించారు.అంతకుముందు కూడా రక్షణ మంత్రిగా భారత సంతతికే చెందిన హర్జిత్ సజ్జన్ ఉన్నారు.చాలా కాలంగా ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. అయితే సైన్యంలో లైంగిక వేధింపులను నియంత్రించడంలో హర్జిత్ సజ్జన్ విఫలం చెందారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయన్ను తొలగించి ఆ స్థానంలో అనితా అనంద్‌ను ఎంపిక చేశారు.అనితా ఆనంద్ కెనడాలో ప్రముఖ న్యాయవాదిగా పేరు సంపాదించుకున్నారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మేముసైతం..



మహేశ్వరం,తొలివెలుగు:

వైఎస్ఆర్ టీపీ అధినేత్రి షర్మిల ప్రజా ప్రస్థానం నేటితో 8వ రోజుకు చేరుకుంది.మహేశ్వరం నియోజకవర్గంలోఈ పాదయాత్ర జరుగుతోంది.షర్మిల పాదయాత్రలో నేడు సినీ నటి,యాంకర్ శ్యామల పాల్గొన్నారు.తన భర్తతో కలిసి వచ్చిన శ్యామల మీడియాతో మాట్లాడుతూ..సమాజంలో మార్పు తెచ్చేందుకు షర్మిల చేపట్టిన పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు.మొదటి నుంచి కూడా నేనువైఎస్ఆర్ ఫ్యామిలీ అభిమానిని అని అందుకే షర్మిల పాదయాత్రకు మద్దతు తెలిపేందుకు వచ్చానని అన్నారు.ప్రతి ఒక్కరు కూడా అక్కతో తమ సమస్యలను చెప్పడం తాను స్వయంగా చూశానన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ప్రమాదాన్ని పసిగట్టవచ్చా?

- **కరోనా అంతు తేల్చేదెన్నడు!**
- **మహమ్మారి గుట్టు విప్పేదెప్పుడు!**
- **కణ పరిశోధనల్లో సైంటిస్టుల ముందడుగు**
- **ఊపిరితిత్తుల విశ్లేషణ చేయొచ్చట!**





ఢిల్లీ,తొలివెలుగు:

కరోనా వైరస్ ఈ ప్రపంచానికి పరిచయమై వచ్చిఏడాదిన్నర దాటినా..ఇప్పటికీ వైద్య రంగానికి కొరకరాని కొయ్యగానే ఉంది. ఎప్పటికప్పుడు రూపం,లక్షణాన్ని మార్చుకుంటున్నమహమ్మారి అంతు ఇప్పటికీ చిక్కలేదు. అయితే తాజాగా పలు అంతర్జాతీయ సంస్థలకు చెందిన పరిశోధకుల బృందం సంయుక్తంగా ఓ కొత్త విషయాన్ని కనుగొన్నారు.కరోనా వైరస్ బారినపడిన వ్యక్తులు ప్రధానంగా ఎదుర్కొనే సమస్య ఊపిరితిత్తులతోనే.వాటి పనితీరు పూర్తిగా దెబ్బతినడంతోనే చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఊపిరితిత్తుల ఆరోగ్యం,ప్రమాద స్థితిని కనుగొనేందుకు సులువైన మార్గాన్నితాజాగా నిపుణులు అభివృద్ధి చేశారు.ముక్కు రంధ్రాల నుంచి ఊపిరితిత్తుల వరకు వెళ్లే మార్గంలో ఏదేని ఒక కణాన్ని విశ్లేషిస్తే..చాలు ఊపిరితిత్తుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవచ్చని చెబుతున్నారు. ఇప్పటికే ఆయా వ్యక్తులు కరోనా బారిపడ్డారా..ఒకవేళ కరోనా వైరస్ బారినపడితే వారి ఊపిరితిత్తులు ఎంతవరకు దెబ్బతిన్నాయో.. ఎలా క్షీణిస్తాయో కూడా ఈ పరీక్షతో అంచనా వేయవచ్చని చెబుతున్నారు. సాధారణంగా కరోనా పరీక్షలు నిర్వహిస్తున్న విధంగానే ఈ పరీక్షలు చేయవచ్చని అంటున్నారు.ఈ పరీక్షతో కరోనా వైరస్ తీవ్రతను మరింత ముందుగానే అంచనా వేసి..రోగులను కాపాడే అవకాశం ఉందని వెల్లడించారు.కణాల ఆరోగ్యం,ఊపిరితిత్తుల పనితీరునే కాదు..ఇతర వ్యాధుల ఫలితాలను

**పూర్తి కథనం..** https://tolivelugu.com/